

విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి - అయినవిల్లి

ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థుల కు పాఠశాల పూర్వ విద్యార్థి దాత అంబటి మురళీమోహన్ రావు రూ.5వేల సహ కారంతో సమకూర్చిన విలువైన నోటు పుస్తకాలతో పాటు పెన్ను, స్కేలు, పెన్సిల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు, మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేరేడుమిల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు వై.ఫణి కుమార్ , ఎ.శ్రీనివాసరావు, జి. సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు

- ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు
- కొవ్వూరుకు వరాల జల్లు
- మలకపల్లి పర్యటనలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - కొవ్వూరు, తాళ్లపూడి

రానున్న గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. సమైక్యాంధ్రలో, నవ్యాంధ్రలో ముఖ్యమంత్రి హోదాలో గోదావరి పుష్కరాలు నిర్వహించానని తెలిపారు. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లిలో మంగళవారం ఆయన పర్యటించారు. వాతావరణం అనుకూలించకపోవడంతో మూడు గంటల ఆలస్యంగా ఆయన పర్యటన సాగింది. తొలుత మలకపల్లిలోని చర్మకారుడు సానమాంద్ర పోసిబాబు, వితంతువు గెడ్డం కృష్ణదుర్గ ఇళ్లకు వెళ్లి పింఛను అందించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని జనరల స్టోర్‌ను సందర్శించారు. నిర్వాహకుడు కొండా వెంకటేశ్వరరావు కుటుంబంతో ముచ్చటించారు. తరువాత గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశంలో పెద్ద మొత్తంగా పింఛను అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో వైకల్యం లేకున్నా పింఛన్లు ఇచ్చి ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే వారి విషయంలో కఠినంగా ఉంటానన్నారు. వివిధ కారణాల వల్ల పింఛను తీసుకోకుంటే మూడు నెలల సంబంధించి పింఛను అందించే వెసులుబాటు కల్పించామన్నారు.

రైతులకు అండగా నిలబడ్డాం

రైతులకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలబడిందన్నారు. ఇబ్బందులు లేకుండా సాగునీరు, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. దగ్గరలో ఉండే మిల్లుకే ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఇన్ పుట్ సబ్సిడీ కూడా రైతుల ఖాతాలకు జమేశామన్నారు. ఈ నెలలో కేంద్రం అన్నదాత సుఖీభవ కింద డబ్బు వేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జమ చేస్తుందన్నారు.

వీలైనంత త్వరలో నిరుద్యోగభృతికి శ్రీకారం చుడతామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. 2027కి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. డిసెంబర్‌కు డయాఫ్రం వాల్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత ఐదేళ్లలో 4 శాతం పనులు పూర్తిచేస్తే ఒక్క ఏడాదిలో తాము 6 శాతం పూర్తిచేశామని తెలిపారు.

కొవ్వూరు అభివద్ధి బాధ్యత నాది

ఓ వైపు గోదావరి, ఇంకోవైపు కడియం, మరోవైపు పాపికొండలు వంటి అందమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయని సిఎం తెలిపారు. పర్యాటకం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. కొవ్వూరులో డిగ్రీ కాలేజీ నిర్మిస్తామని, స్థానిక ప్రభుత్వాసుపత్రిని 150 పడకల సామర్థ్యంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 150 పడకల ఆస్పత్రులు నిర్మిస్తామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని అన్ని ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జల వనరులు శాఖ మంత్రికి సూచించామన్నారు.

పి4లో భాగంగా ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, కనీసం ఒక లక్షమంది మార్గదర్శులు దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. దానికి టాటా, బిర్లా, అదానీ, జిందాల్ వంటివారిని పిలుస్తామని తెలిపారు. 2029 సంవత్సరం నాటికి పేదరికం పూర్తిగా నిర్మూలించడమే పి4 ప్రధాన లక్ష్యమన్నారు. రూ.9.55 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి రాష్ట్రంలో 9.55 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.



ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



చర్మకారుల కుటుంబంతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

సర్పంచ్‌కు అవమానం

మంగళవారం మలకపల్లి గ్రామంలో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో సర్పంచ్ రాపాక రాజేశ్వరికి అవమానం జరిగింది. ప్రొటోకాల్ ప్రకారం సభకి సర్పంచ్ అధ్యక్షత వహించాల్సిఉన్నా కనీసం ఆమె పేరు ప్రస్తావించలేదు. పలువురు నాయకులతో సభా వేదికపై ఆమె కూర్చొన్నారు. ప్రోగ్రామ్ షీట్‌లో సర్పంచ్ పేరు లేకపోవడంతో బలవంతంగా ఆమెను బయటకి పంపించేశారు. గత పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వైసిపి మద్దతుదారులు గెలిచారు. ఒక్క మలకపల్లి గ్రామంలో మాత్రం టిడిపి మద్దతుదారుగా ఉన్న దళిత మహిళ రాజేశ్వరి సర్పంచిగా ఎన్నికయ్యారు. అలాంటిది స్వయానా టిడిపి అధినేతగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరైన సభలో సర్పంచికి స్థానం కల్పించకపోవడం చర్చనీయాంశమైంది. సర్పంచ్‌ని సభా వేదిక పైనుంచి పంపేస్తున్న సమయంలో కనీసం అక్కడ ఉన్న టిడిపి నాయకులు కూడా పట్టించుకోకపోవడం విశేషం.

సార్వత్రిక సమ్మె విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కొబ్బరి వలుపు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్లు పిలుపునిచ్చాయి. మంగళవారం మండలంలోని లొల్ల లాకుల వద్ద జరిగిన కార్యక్రమ ంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ మనదేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలోనిమోడీ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ,రైతు వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చింది. వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారు అని అన్నారు. సంఘాల రిజిస్ట్రేషన్ అవకుండా ఈ కోడ్స్ అడ్డుపడతాయి అని అన్నారు. జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్తు, రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్, స్టీలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తుందని అన్నారు. కొబ్బరి వలపు, దింపు, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. సమావేశం అనంతరం సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దుళ్ళ పెద్ద శ్రీను, ప్రధాన కార్యదర్శి కేత రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పితాని వెంకటేశ్వరావు, సభ్యులు పాల్గొన్నారు.



సమ్మె పోస్టర్ను ఆవిష్కరిస్తున్న కార్మికులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ముమ్మిడివరం నగర పంచాయతీ ఇంజినీరింగ్ విభాగం(అవుట్ సోర్సింగ్)ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు మొక్కవిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నగర పంచాయతి కార్యాలయం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన ధర్నా నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులందరికీ జిఒనెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని, 5 ఏళ్ల సర్వీస్ పూర్తయిన మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన తల్లికి వందనంతో పాటు అన్ని పథకాలను తమకు వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ, తమకు న్యాయం చేయాలన్నారు. గతంలో 17 రోజుల సమ్మె కాలంలో కార్మికులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం హామీలు చేయాలని డిమాండ్ చేస్తూ, మొద్దు నిద్ర విడాలని కళ్లకు గంత లతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.అరుణ్ కుమార్, వి.వెంకటేశ్వర రావు, ఎస్.అజయ్ కుమార్, జి.రమేష్, కె.గోవింద రాజు, వి.ప్రసాద్, కె.వెంకట శివ, కె.శరత్, జి.ప్రదీప్, జి.వెంకటేశ్వర రావు, సిహెచ్.వెంకటేశ్వర రావు, ఎస్.రామరాజు, కె.శ్రీనివాస రావు, ఎస్.అరుణ, ఎన్.బొజ్జమ్మ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



కళ్లకు గంతలు కట్టుకుని నగర పంచాయతీ కార్మికుల నిరసన



అందజేస్తున్న శేషామణి మనవరాలు హర్షిత

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

స్థానిక మహాత్మా గాంధీ హైస్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ప్రథమ, ద్వితీయ, సాధించిన నలుగురు విద్యార్థిని, విద్యార్థులకు వడ్లమూడి శేషామణి రూ.16 వేల మంగళవారం అందజేశారు ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి. ఎస్ రాజు మాట్లాడుతూ ఇటువంటి స్కాలర్షిప్ ఇవ్వడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటాయన్నారు. విద్యాభివద్ధికి తోడ్పాటు అందిస్తాయని అన్నారు. స్కాలర్షిప్ అందించిన శ్రీ సుబ్బరాజు కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఎల్ఎ వేగుళ్లను కలిసిన జె.మేడపాడు పిఎసిఎస్ ఛైర్మన్

ప్రజాశక్తి -మండపేట

జెడ్.మేడపాడు పిఎసిఎస్ ఛైర్మన్ గా నియమితులైన సలాది బాల సుబ్రహ్మణ్యం మంగళవారం మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వర రావును మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో పిఎసిఎస్ ఛైర్మన్‌గా నియమించిన ఎంఎల్ఎ వేగుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ వేగుళ్లను సత్కరించారు. ఈ సంఘం మెంబర్లుగా సంగిశెట్టి అమ్మన్న, బి.మధన మోహన రమణారావు నియమితులయ్యారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ ప్రవీణ్‌కు సన్మానం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్నిన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసేవలు అందించిన పలువురి ఘనంగా సన్మానించారు.

రామచంద్రపురం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, డాక్టర్లు అందించే నిస్వార్థ సేవలు వెలకట్టలేనివని డాక్టర్ ప్రవీణ్ వ్యాఖ్యానించారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ఏరియా ఆసుపత్రిలో తనకు జరిగిన సన్మానం అనంతరం డాక్టర్ ప్రవీణ్ మాట్లాడారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటే సమాజం బాగుంటుందని వారి ప్రాణాలను కాపాడుతున్న వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ తోపాటు పలువురు వైద్యులను మంగళవారం కూటమి నాయకులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తండ్రి సత్యం మాట్లాడుతూ. సమాజం క్షేమం కోరుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం డాక్టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. తమ సేవలను గుర్తించి సత్కరించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంకు వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మంగళవారం ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రామచంద్రపురం కోఆర్డినేటర్ కోట శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఏరియా హాస్పిటల్ డాక్టర్స్ అందరినీ సన్మానించారు. కార్యక్రమంలో కడలి రాంపండు, కట్ట సూర్యనారాయణ, కట్ట గోవిందు, గుత్తుల వీరన్న శెట్టి, మెహతాబ్ ఖురేషి, కాలా శ్రీనివాస్, కడలి ప్రసాద్ గారు పాల్గొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం పట్టణంలో గల కమల నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ రామారావు ను రామచంద్రపురం డివిజన్ ఆర్ఎంపి వైద్యుల సంఘం నాయకులు సన్మానించారు. రామారావు మాట్లాడుతూ వైద్యుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వైద్యవత్తులోని ప్రతి ఒక్కరు నియమ నిబంధనలతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్‌వి.కృష్ణారావు, కార్యదర్శి సిహెచ్.దేవా నందం, డాక్టర్ పివివి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల యొక్క సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెదపల్ల, చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధి కారులు డి.సాయి కిషోర్, ఎన్.లక్ష్మీ స్నేహ, బి.అనంత రామకృష్ణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక పిహెచ్‌సిలతో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, వారంతా వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.సూర్యనారాయణ, రాజా హక్కుల, సిహెచ్ఒ ఎంఎస్ఎన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, మణి, శ్రీనివాస్, ఉమా, తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మండపేట పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ వైద్యులు డాక్టర్ అక్కల మల్లేశ్వరలింగంను జిల్లా పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు కోన సత్యనారాయణ సత్కరిం చారు. కార్యక్రమంలో జిల్లా పిఎంపి ఉపాధ్యక్షులు బల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో ఎముకల వైద్య నిపుణులు రామారావుకు సన్మానం



పెదపల్ల పిహెచ్‌సిలో డాక్టర్స్‌డే నిర్వహిస్తున్న వైద్యారోగ్యశాఖ



మండపేటలో వైద్యులు మల్లేశ్వర లింగంకు సన్మానం

వద్దిపర్రులో ఉచిత రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వద్దిపర్రు గ్రామంలో మంగళవారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. 30 మంది యువకులు ఈ శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. వద్దిపర్రు గ్రామానికి చెందిన ఐఎఎస్ అధికారి పల్లేటి రాజబాబు పుట్టినరోజు సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. తలసేమియాతో బాధపడుతున్న పిల్లల కొరకు పల్లేటి ట్రస్ట్ అనేది నెలకొల్పి ట్రస్ట్ తరపున రక్తదాన శిబిరాన్ని స్వచ్ఛందంగా ఏర్పాటుచేసి తమ రక్తాన్ని ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రస్తుతం ఐఎఎస్ అధికారి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గాను, ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని కాకినాడకు చెందిన రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తని సేకరించారు.

చిన్నారులకు దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ద్రాక్షారామ భీమేశ్వర దంత వైద్యశాల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చిన్న పిల్లలకు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పిల్లలకు దంతపరీక్షలు నిర్వహించి, ఉచితంగా టూత్ పేస్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి కుమార్‌ను సూర్య స్కూల్ యాజమాన్యం యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ స్వరూప్, పెన్నాడ బుచ్చి రాజు, సత్తిబాబు, కుమారి పాల్గొన్నారు

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

ఆత్రేయపురం : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకరంగా ఉంటామని ఆత్రేయపురం, ర్యాలి పిహెచ్‌సి వైద్యాధికారులు అన్నారు. మంగళవారం జాతీయ మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి దోమకాటు ఆరోగ్యానికి చేటు అంటూ నినాదాలు చేశారు. ప్రతీ శుక్రవారం డ్రైడే ఫ్రైడే ద్వారా ఇంటిలో, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వలు దోమలకు ఆవాసాలుగా మారతాయన్నారు. దోమలు కుట్టకుండా సాధ్యమైనంతవరకు దోమ తెరలు సూచించారు.

వరదలపై ముందస్తు ప్రణాళికలు

మామిడికుదురు : వరదలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని డిఎల్‌డిఒ జె. వేణుగోపాల్, తహశీల్దార్ పి.సునీల్ కుమార్ సూచించారు మండల పరిషత్ కార్యాలయంలో వరదలను ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై పలు శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిటి శరణ్య, మండల పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

లబ్ధిదారులకు మంగళవారం మంగళవారం ఎన్‌టిఆర్ పింఛన్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. వివరాలు ఇవి..

అమలాపురం: స్థానిక పురపాలక సంఘ 25 వ వార్డు 15వ సచివాలయ పరిధిలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పరిశీలించారు. అనంతరం వికలాంగులకు వద్ధులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ నిర్మల్‌కుమార్, డిఆర్‌డిఎ, పీడీ సాయినాథ్ జయచంద్ర గాంధీ, తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి :** అయినవిల్లిలంక గ్రామంలో పింఛన్లను ఎంపీ గంటి హరీష్ మాధుర్ గ్రామంలో ఇంటింటికీ తిరిగి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సరోవరరావు, ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు వస్తా శ్యామ్, కార్యదర్శి మేడిశెట్టి అంజిబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** సిహెచ్.గున్నేపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. చినకొత్తలంకలో డిఆర్‌డిఎ పీడీ జై చంద్ర గాంధీ, ఎపిఎం అన్నపూర్ణ చేతులు మీదుగా వితంతు పింఛన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో గోలకోటి దొరబాబు పలువురు పాల్గొన్నారు.




పింఛన్ అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో వివిధ పథకాలు కింద కొనసాగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేసి ఆ యొక్క వసతులను ప్రజలకు అందుబాటులోకి తేవాలని కలెక్ట ర్ ఆర్.మహేష్ కుమార్ సంబంధిత ఇంజనీర్లను కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం కోనసీమ జిల్లా పరిధిలోని పలు నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీర్లు కాంట్రాక్టర్లతో సమీక్షించి నిర్మాణాలు పూర్తి చేసేందుకై తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం లో జెసి తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వైద్యసేవలను సద్వినియోగంచేసుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు ఎన్‌టిఆర్ వైద్యసేవ ద్వారా అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బద్రి రమా పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి నందు మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యురాలు సాయి శృతి అధ్యక్షతన ఎన్‌టిఆర్ వైద్య సేవ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివద్ధి కమిటీ డైరెక్టర్స్ కుంచె శ్రీనివాస్, దంగేటి శ్రీనివాస్ పాటు గుత్తుల సాయి, చెల్లె అశోక్, గొలకోటి దొరబాబు, అర్డాని శ్రీనివాస రావు, పాయసం చిన్ని, యాళ్ల ఉదయ్, పిల్లి నాగరాజు మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు రామస్వామి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనపల్లి శిరంగు రంగనా యకమ్మ జడ్‌పి ఉన్నత పాఠశాలలో సుమారు 20 ఏళ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆరవ రామస్వామి నాయుడు సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. రామస్వామినాయుడు ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆ పాఠశాలలో హెచ్‌ఎం నూకల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రామస్వామినాయుడు, ఉపాధ్యాయిని శ్రీనివాసమ్మ దంపతులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి ఛైర్మన్ గుర్లింక చిన్న, ఎంపిటిసి సభ్యులు దేశంశెట్టి నాగరత్నకుమారి, నాగులపల్లి శేష వేణి, మాజీ జడ్‌పిటిసి సభ్యులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నీటి సంఘ డైరెక్టర్ మంచెం బాబి, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గొలకోటి తాతాజీ, పీడీ కామన మధుసూదనరావు, ఉపాధ్యాయులు నడింపల్లి పద్మనాభన్, భాగ్యలక్షితదితరులు పాల్గొన్నారు.



రామస్వామినాయుడు, శ్రీనివాసమ్మ దంపతులకు సన్మానం

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

బాలికలు, మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని అమలాపురం రూరల్ సిఐ, డి.ప్రశాంత్ కుమార్ అన్నారు. గొల్లవిల్లి సిఎస్‌ఎం జూనియర్, ఎంఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ కె.బాలాజీ అధ్యక్షతన సిఐ ప్రశాంత్ కుమార్ స్థానిక ఎస్ఐ సిహెచ్.రాజేష్‌తో కలిసి విద్యార్థినిలకు అవగాహనా సదస్సు నిర్వహించారు.శక్తి యాప్ ను చదువుకునే ప్రతి విద్యార్థిని డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. అనంతరం శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. చదువుకునే విద్యార్థినిలు, మహిళల రక్షణకు సంబంధించి అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సమయస్ఫూర్తితో ఎదుర్కొనే విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. ఆకతాయిల పట్ల అనునిత్యం విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సెల్ ఫోన్ వినియోగంలో నిబంధనలు మెలకువలు పాటించాలన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని చదువుకునే వయసులో చదువు పైనే దృష్టి పెట్టి లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సిఐ సూచించారు.

ఉద్యాన వన పంటల సాగుకు అవకాశం

ప్రజాశక్తి - ఆలమూరు

ఉపాధి హామీ చట్టం ద్వారా ఉద్యానవన పంటల సాగుకు మెరక భూమి గల రైతులకు కేంద్ర ప్రభుత్వం సదా అవకాశం కల్పించిందని వినియోగించుకోవాలని ఇన్‌చార్జి డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఈ పథకం ద్వారా జామ, తైవాన్ జామ, కొబ్బరి, కోకో, మల్లె, గులాబి, మునగ వంటి పంటలు సాగు చేసుకోవచ్చు అన్నారు. 5 ఎకరాలు మెరక భూమి ఉన్న సన్న, చిన్న కారు రైతులు మాత్రమే అర్హులు అన్నారు. ఇవి సాగు చేసుకునే వారికి రెండేళ్లపాటు మెయిన్ ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులంతా ఉపాధి హామీ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, ఎపిఒ అరుణ కుమారి, టెక్నికల్ అసిస్టెంట్లు పి.ప్రకాష్, ఎం.అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మూడు మట్టి లారీలు సీజ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని మసకపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 8 భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న 3 లారీలను సీజ్ చేసినట్లు ఆర్‌డిఒ దేవరకొండ అఖిల తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, పోలీసులతో కలిసి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి అనుమతులు లేకుండా గోంద్రు మట్టిని తరలిస్తున్న 3 లారీలను సీజ్ చేశారు. లారీలను భూగర్భ గనుల శాఖకు అప్పగించడం జరిగింది. ఈ తనిఖీల్లో తహశీల్దార్ శ్రీరామ్, ఆర్‌ఐ, విఆర్‌ఒ, పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

చేబ్రోలు గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కాజులూరు మండలం మంజేరుకు చెందిన పలువురు తలుపులమ్మలోవ వెళ్లూ మార్గమధ్యలో చేబ్రోలు జాతీయ రహదారి పెట్రోల్ బంక్ వద్ద ఆటో ఆపి టిఫిన్ చేస్తున్నారు. అదే సమయంలో తాళ్ళరేవు నుంచి వైజాగ్ వెళుతున్న కారు వేగంగా వచ్చి డివైడర్ దాటుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. అదేవేగంతో రోడ్డుపక్కన ఆగివున్న ఆటోను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న చేబ్రోలు గ్రామానికి చెందిన ఓరిగంటి అప్పలరాజు, కర్రి చక్రం గాయపడ్డారు. వీరిని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆగివున్న ఆటోలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో నందిగంపాడు గ్రామానికి చెందిన ఆత్కూరి పెద్ద సత్యనారాయణ(51) మంగళవారం పాముకాటుకు గురై మృతి చెందాడు. పశువుల కోసం మంగళవారం ఉదయం సత్యనారాయణ గడ్డి కోసేందుకు పొలానికి వెళ్లాడు. అక్కడ గడ్డి కోస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు వెంటనే అతన్ని మోటార్ సైకిల్‌పై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు పోలవరం కాలువ వద్ద నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై మంగళవారం పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.10,050 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడకు చెందిన సూరిశెట్టి శ్రీధర్ (42) మంగళవారం 16వ నంబరు జాతీయ రహదారిపై జగ్గంపేట మండలం కృష్ణవరం టోల్‌గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వ్యాన్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న శ్రీధర్ ప్రతి రోజు కడియపులంక నుంచి పూలు లోడుతో విశాఖపట్నం వెళ్లి అక్కడ నుంచి ఒక ఆంగ్ల దిన పత్రికలను రాజమహేంద్రవరం తీసుకువస్తుంటారు. ఈనేపథ్యంలో తిరుగు ప్రయాణంలో వస్తున్న శ్రీధర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

భోజనశాల ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - కొత్తపేట

డొక్కా సీతమ్మ పేరుతో భోజనశాల ఏర్పాటు అభినందనీయమని కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. గొలకోటివారి పాలెంలో పంచముఖ ఆంజనేయస్వామిని మంగళవారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి మంగళవారం 200 మందికి అన్నదానం నిర్వహించే విధంగా ఏర్పాటు చేసిన సీతమ్మ వారి భోజనశాల, పాంచాల రేవు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మండలం లో న్యూఫీడర్ ఆర్‌డిఎస్ఎస్ వర్క్ కారణంగా బుధవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మంగళవారం ఎలక్ట్రికల్ ఇఇ కె.రాంబాబు మంగళవారం తెలిపారు. పనులు కారణంగా ఉప్పలగుప్తం, పేరాయిచెరువు, జగ్గరాజుపేట, గొల్లవిల్లి, వాడపర్రు, కూనవరం, కిత్తన చెరువు, చీకట్లపాలెం, సన్నవిల్లి,సూదా పాలెం ,భట్టుపాలెం, నంగవరం, భీమనపల్లి, సింగరాయపాలెం, విల్లసవిల్లి, మునిపల్లి, పెదగాడవిల్లి, చినగాడవిల్లి, వానపల్లిపాలెం, ఎన్. కొత్తపల్లి, రాఘవులపేట గ్రామాలకు ఉదయం 9 గం.నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారని తెలిపారు

అంబేద్కర్ రాజ గృహంలో పుట్టినరోజు జరుపుకోవడం సంతోషకరం

ప్రజాశక్తి - అమలాపురం

అంబేద్కర్ రాజ గృహం ముంబయిలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఎంఎల్‌ఎగా చంద్రబాబు జన్మనిస్తే ఆ అర్హత అందించిన వ్యక్తి అంబేద్కర్ అని ఎంఎల్‌ఎ ఆనందరావు అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ల వల్లే నాకు అవకాశం వచ్చిందన్నారు. అంబేద్కర్ మనమడు ఆనంద్ అంబేద్కర్ సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం మరువలేనిది అన్నారు. ఈ సమావేశంలో టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

డెంగీపై అవగాహనా ర్యాలీలు


అంబాజీపేటలోని ర్యాలీలో పాల్గొన్న ఎంపిపి, వైద్య సిబ్బంది


చొప్పెల్లలో పిహెచ్‌సి వద్ద వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ర్యాలీ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల మంగళవారం డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా వైద్య సిబ్బంది అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ప్రజలు డెంగీ తదితర విష జ్వరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

అంబాజీపేట: అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో డెంగీ వ్యాధి నిర్ధారణ, లక్షణాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సంబంధిత కరపత్రాలను ఎంపిపి డి.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. వైద్యాధికారి కెఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎడిఎస్ దోమకాటు ద్వారా వ్యాధి వ్యాపిస్తుందని చిన్నగా నలుపు, తెలుపు మచ్చలు కలిగిన వాటిని టైగర్ దోమలంటారు. రక్త పరీక్ష మెక్ ఎలిసా టెస్ట్ ద్వారా వ్యాధి నిర్ధారించవచ్చని డెంగీ జ్వరం, హేమ రేజి జ్వరం, డెంగీ షాక్ సిండ్రోమ్ రకాలు గల ఈ వ్యాధి హఠాత్తుగా వచ్చి తీవ్రమైన జ్వరంతో మొదలై కళ్ళు కదిరించలేని పరిస్థితితో ఎముకలోను కండరాలలోనూ నొప్పి శరీరంపై క్రాస్ వస్తాయన్నారు. దోమ తెరలు వాడటం, పరిసరాలులో నీటి నిల్వలు లేకుండా డ్రై డే ఫ్రై డే రోజున పాటించవలెనని అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ బి.అప్పారావు, జెవిఎస్ అర్.ప్రసాద్, పిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఎఎన్ఎమ్, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు. **ఆలమూరు:** గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పి డెంగీ వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలని పెదపల్ల, చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారులు డి.సాయి కిషోర్, ఎన్.లక్ష్మీ స్నేహ, బి.అనంత రామకృష్ణ అన్నారు. డెంగీ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా స్థానిక పిహెచ్‌సిలతో పాటు ఆయుష్మాన్ మందిర్‌లో మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.సూర్యనారాయణ, రాజా హక్కుల, సిహెచ్ఒ ఎంఎస్ఎన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, మణి, శ్రీనివాస్, ఉమా, తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** కేశనకుర్రు,జి.వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొత్త మురముళ్లలో టీబీ ముక్త భరత్ అభియాన్, డెంగీ వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యధికారి డాక్టర్ భరతలక్ష్మి, కేశనకుర్రు, జి.వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎంఎస్ రాజేష్ బాబు, ఇందిరాశ్రీ, సబ్ యూనిట్ అధికారి ఎస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం సచివాలయం వద్ద ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో డెంగీ వ్యతిరేక మాసోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెక్టర్ సూపర్ వైజర్ సంపూర్ణ, హెల్త్ అసిస్టెంట్ ఎం మీరా సాహెబ్, ఎఎన్ఎం మేరి లతో పాటు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మండలంలోని హసన్ బాద బాలుర వసతి గృహంలో మంగళవారం దోమల నిర్మూలన మందు పిచికారీ చేశారు. అదేవిధంగా జాతీయ డెంగీ నిర్మూలన మాసోత్స వం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ నాగ బాబు, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎఎన్ఎం వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్లు త్రిమూర్తులు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు **కపిలేశ్వరపురం:** డెంగీ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని ప్రబలకుండా అరికట్ట వచ్చని జిల్లా మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు అన్నారు. అచ్యుతాపురం పీహెచ్ సి ని ఆయన మంగళవారం తనిఖీ నిర్వహించారు. జూలై నెలలో చేపట్టే డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపి హెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, ఎంఇఒ తాతారావు, ఎంపిహెచ్ఎస్ నాని బాబు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - రావులపాలెం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ జులై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం పిలుపునిచ్చారు. మండల పరిధి ఊబలంక లో మంగళవారం ఉల్లి సంచార ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బలరాం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక,ఉద్యోగ,రైతు వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. ఈకోడ్ రద్దు చేయాలని లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారని ఆవేదన వ్యక్తం చేసారు. సమావేశం అయిన అనంతరం సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కుచ్చు పాపారావు, ప్రధాన కార్యదర్శి మానుపాటి చిన్న,కోశాధికారి పువ్వుల సూరన్న,కార్యదర్శి అవిడి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కొలసాయి అధికసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

రైతు నేస్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రావులపాలెం

రైతుల ఆర్థిక సుస్థిరతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రైతు నేస్తం" పథకం ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలి రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామక్రిష్ణ అన్నారు.మండల పరిధి గోపాలపురంలో టిడిపి అధ్యక్షుడు అధికారి నాగు అధ్యక్షతన జరిగిన రైతు నేస్తం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆకుల రామక్రిష్ణ హాజరయ్యారు. కార్యక్రమంలో గోపాలపురం గ్రామ జనసేన అధ్యక్షులు ఓదురి శివ, సొసైటీ సెక్రెటరీ నూకపెయ్యి సుధాకర్ ,యాళ్ల మునీశ్వరరావు ,వంగా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ జులై 1 నుంచి 31 వరకు. అమల్లో ఉన్నట్లు డిఎస్పి సుంకర మురళీమోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు డివిజన్ పరిధిలో ఉన్నటు వంటి కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, పి.గన్నవరం, అంబాజీపేట అయినవిల్లి, నగరం, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి .పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలకు ఈ సెక్షన్ 30 అమలు వర్తింపులోఉంటుందన్నారు. వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలు లేదన్నారు.

రామచంద్రాపురం సబ్ డివిజన్ పరిధిలో..

రామచంద్రపురం: రామచంద్రాపురం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ జూలై 1 నుండి అమలు చేస్తున్నామని డిఎస్‌పి రఘు వీర్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. రామచంద్రాపురం, ద్రాక్షారామం, పామర్రు, మండపేట, మండపేట రూరల్, అంగర, రాయవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రాంతాలకు ఇది వర్తిస్తుందన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు

ప్రజాశక్తి - పి.గన్నవరం

జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై రెవిన్యూ అధికారులు కొరడా ఝళి 'అక్రమ మైనింగ్ పై హైకోర్టు కన్నెర్ర ' పేరుతో ఇటీవల ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన సంగతి తెలిసిందే. జూన్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు ఇసుక తవ్వకాలపై నిషేధం ఉంది. అయినప్పటికీ మైనింగ్ మాఫియా ఎడాపెడా అక్రమాలకు పాల్పడుతోంది. స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు కలెక్టర్ స్పందించారు.రీచ్ ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో మంగళవారం కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తొలుత స్థానిక మండల పరిధిలోని మానేపల్లి శివారు పెదకందాలపాలెం నదీ గర్భం లో ఇసుక రీచ్ ను ఆయన బృందంతో తనిఖీ చేశారు. అనంతరం మానేపల్లి గ్రామం వద్ద నదిలో ఇసుక రీచులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానేపల్లి గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్న రెండు జెసిబిలను సీజ్ చేసి జిల్లా గనులు భూగర్భ శాఖకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి. శ్రీపల్లవి, పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు,విఆర్ఓ నాగన్న, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నా రు.

జొన్నాడ ఇసుక ర్యాంపు మూసివేత

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడ ఇసుక ర్యాంపును మంగళవారం నుంచి మూసివేస్తున్నట్లు మండల లెవల్ సాండ్ టాస్క్ ఫోర్స్ టీమ్ విజిట్ చేసి, వెల్లడించింది. టీం సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోదావరికి వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ఈ మేరకు ఉన్నత అధికారులు ఆదేశాలు ఇచ్చినట్లు వారు తెలిపారు. ఇసుక అవసరమైన లబ్ధిదారులు స్టాక్ పాయింట్ నుంచి లావాదేవీలు జరుపుకోవచ్చని వారు వివరించారు. గోదావరి నదిలో ఏవిధమైన ఇసుక తవ్వకాలు జరపరాదని, అక్టోబర్ 15 వరకు నిషేధం ఉన్నదని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.


కేశవరంలో రిలే నిరాహార దీక్ష విరమణ చేసిన శ్రీ వాణి

ప్రజాసంఘాల మద్దతుతో శ్రీవాణి దీక్ష విరమణ

ప్రజాశక్తి - మండపేట

కేశవరం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో నెలకొన్న సమస్యలపై 75 రోజులుగా వల్లూరి శ్రీవాణి చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారం విజయవంతంగా ముగిసింది. ప్రజాసంఘాలు ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించి, దీక్ష విరమింపజేశారు. సంబంధిత అధికారులు హైస్కూల్ సమస్యలను వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్, ఎఐఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జోసఫ్, తదితరులు మాట్లాడుతూ శ్రీ వాణి ఆరోగ్య రీత్యా తాత్కాలికంగా రిలే నిరాహారదీక్షలను విరమిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే, ప్రజా సంఘాల మరింత ఉద్యమానికి దిగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకట్, సాయిరాం, సుహాస్, పిడిఎస్‌యు కె.సురేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

వైసిపి మండల స్థాయి సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలో వైసిపి మండల స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈనెల 5న వెంకటాయపాలెం లో కళ్యాణ మండపం నందు జరుగబోయే వైసిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశమునకు కార్యాచరణ గురించి చర్చించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ 5న జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు వెంకటేశ్వరరావు, ఎంపిపి అంబటి భవాని, ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళీకృష్ణ, మాజీ ఎపి ఐడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ హరీష్‌కు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి - అమలాపురం

మోటారు వాహనాల ఫిట్నెస్ కొరకు ప్రభుత్వం నూతన విధానంలో వాహన దారులకు సమస్యలు ఉన్నాయని ఎంపీ హరీష్‌కు అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా జెఏసి నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకే సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని ఎంపీ పేర్కొన్నారు. మంగళవారం అమలాపురం ఎంపీ కార్యాలయంలో రవాణా జెఏసి నాయకులు కలిసి సమస్య పరిష్కరించాలని కోరారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ పి నెం. 3/2023 ఓ.ఎస్. నెం. 183/2020

బిట్వీన్
దగ్గుపల్లి సాయిబాబా ... డి.హెచ్.ఆర్
మరియు
యజ్జల అప్పారావు ... జె.డి.ఆర్

ఈ నెంబరు డిక్రీ బాకీ నిమిత్తము జె.డి.ఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారిచే ది. 22-07-2025 న తేది ఉదయం గం. 10.30 ని.ల లగాయితు బహిరంగంగా వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు ది. 22-07-2025 వ తేదీన పై కోర్టులో హాజరై పాడుకొనవచ్చును. వివరాలకు డిహెచ్‌ఆర్ తరపున అడ్వకేట్ గార్ని గానీ, కోర్టు నజారత్‌లో సంప్రదించగలరు.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, తుని స.రి., తుని మండలం, చామవరం గ్రామం, జిరాయితీ మెర్క భూమి

1వ ప్రతి : సర్వే నెం. 172/7రులో య. 1.56 ట్లు భూమి కి హద్దులు తూర్పు : సర్వే నెం. 172/8 రు లో నాగం వెంకటరమణ గారి భూమి, దక్షిణం: సర్వే నెం. .156 రు లో నాగం సూర్యప్రభ మరియు యితరుల భూమి, పడమర : సర్వే నెం. 154 రు లో యజ్జల అప్పారావు మరియు యితరుల భూమి, ఉత్తరం : సర్వే నెం. 172/6రు లో కురుమళ్ళ శ్రీను గారి భూమి.

2వ ప్రతి : సర్వే నెం. 196/2రులో య.0.03ట్లు భూమి కి హద్దులు తూర్పు : సర్వే నెం. 196/17 రు లో బొప్పన అచ్యుతం గారి భూమి, దక్షిణం: సర్వే నెం. 196/4 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి, పడమర : సర్వే నెం. 196/1 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి, ఉత్తరం : సర్వే నెం. 195 రు లో మేడిశెట్టి వరలక్ష్మి మరియు యితరుల భూమి.

3వ ప్రతి : సర్వే నెం. 196/3రులో య. 0.04 ట్లు భూమి కి హద్దులు తూర్పు : సర్వే నెం. 196/17 రు లో బొప్పన అచ్యుతం గారి భూమి, దక్షిణం : సర్వే నెం. 196/4 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి, పడమర : సర్వే నెం. 196/2 రు లో యజ్జల అప్పారావు గారి భూమి, ఉత్తరం : సర్వే నెం. 195 రు లో మేడిశెట్టి వరలక్ష్మి మరియు యితరుల భూమి.

4వ ప్రతి : సర్వే నెం. 196/8రులో య. 0.07 ట్లు భూమి కి హద్దులు తూర్పు : సర్వే నెం. 196/9 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి, దక్షిణం: సర్వే నెం. 196/13 రు లో యజ్జల నారాయణమూర్తి మరియు యితరుల భూమి, పడమర : సర్వే నెం. 193 రు లో సిద్ధా రాణి మరియు యితరుల భూమి, ఉత్తరం : సర్వే నెం. 196/7 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
ఎ. విజయలక్ష్మి, అడ్వకేట్, తుని
సెల్: 9010374668

CHANGE OF NAME

I, CHILUKURI RAMA KRISHNA MOHAN PRASAD (New Name), S/o Chilukuri Naganna, Hindu, Male, R/o D.No.3-219/51, F.No.401, Sri Sai Ambica Towers, Opposite To Chaitanya School, Tanuku Bypass Road, K.Savaram, Undrajavaram Mandal, E.G.Dist., A.P-534216. Have changed my name from CHILUKURI RAMA KRISHNA MOHANA PRASADA RAO (Old Name) To CHILUKURI RAMA KRISHNA MOHAN PRASAD (New Name) FOR ALL PURPOSE INCLUDING OBTAINING OF INDIAN PASSPORT FOR RENEWAL OF NEW PASSPORT.

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT VISAKHAPATNAM
O.S.7/2020

Between:
Sri Velaga Venkata Vivek ...Plaintiff
And
Smt. K. Atchiyyamma & 17 others ...Defendants

SUMMONS

To,
Defendant No.6:
Sri Syed Ilias, S/o. Ishak, Muslim, aged 48 years, R/o D.No.73-16-8, Srinivasa Gardens, AV Appa Rao Road, Rajahmundry.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the XII Addl. District & Sessions Judge at Visakhapatnam in O.S.7/2020 on **16-07-2025** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-pate orders against you.

(By Order of the Hon'ble Court)
D.V.V.R. PRATAP
R. SARADA NAGARJUN
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT VISAKHAPATNAM
I.A.6/2020 in O.S.7/2020

Between:
Sri Velaga Venkata Vivek ...Petitioner/Plaintiff
And
Smt. K.Atchiyyamma & 17 others ...Respondents/Defendants

NOTICE

To,
Respondent No.6:
Sri Syed Ilias, S/o. Ishak, Muslim, aged 48 years, R/o D.No.73-16-8, Srinivasa Gardens, AV Appa Rao Road, Rajahmundry.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the XII Addl. District & Sessions Judgeat Visakhapatnam in I.A.6/2020 in O.S.7/2020 on **16-07-2025** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-pate orders against you.

(By Order of the Hon'ble Court)
D.V.V.R. PRATAP
R. SARADA NAGARJUN
Advocates, Visakhapatnam.

మహారాజశ్రీ 1వ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 22/2024 in O.S. No. 400/2013

Between:
Padala Vijaya Bhaskara Reddy ...*DHr/ Plaintiff*
AND
Vipparthi Sujatha & Others ...*JDr's/ Defendants*

2. Vipparthi Meghana, D/o. late Vijaya Kumar, age 20 years, House wife, D.No. 55-7-70, Rajamahendravaram.

3. Vipparthi Akhil, S/o. late Vijaya Kumar, age 18 years, House wife, D.No. 55-7-70, Rajamahendravaram.

...*2, 3 JDr's/ Defendants*

పై నెంబరు దావాలో 2, 3 జె.డి.ఆర్స్/ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 07-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **పి.ఎన్.వి.ఎస్.సురేంద్రరెడ్డి**
01-7-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 306/2024

Between:
Indian Bank, being represented by its Assistant, General Manager, Main Branch, Main Road, Innespeta, Rajamahendravaram. ...*Plaintiff*
AND

1. Meghana Homeo Distributors, rep. by its Proprietor, Srilakshmi, wife of backside Shelton Hotel, D.No. 56-6-19/2, Maruthi Colony, Ground Floor, Pantakaluva Road, Patamata, Vijayawada.

2. Gajjelakonda Srilakshmi, wife of Gajjalakonda Sivaramakrishna, D.No. 57-14-1A, Ground Floor, Pantakaluva Road, Patamata, Vijayawada.

3. G.Sivaramakrishna, son of Veerabhadra Rao, D.No. 57-14-1A, Ground Floor, Pantakaluva Road, Patamata, Vijayawada.

...*1, 2, 3 Defendants*

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 09-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **బి.వి.రమణారావు**
01-7-2025 అడ్వకేట్, రాజమండ్రి

IN THE COURT OF THE HONORABLE X ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM SPL. JUDGE FOR THE TRAIL OF CASES UNDER SC & ST (POA) ACT: EAST GODAVARI DISTRICT AT RAJAMAHENDRAVARAM
M.V.O.P NO: 658/2024

Between:
Sakurthi Ganesh ...*Petitioner*
AND
Gangumalla Durga Rao and 2 others ...*Respondents*

Notice to 1st Respondent
1st Respondent:
Gangumalla Durga Rao, S/o. Venkateswara Rao, Age 35 years, Male, Hindu, Driver of TATA Ace Van bearing No: AP-39-UQ-2697, R/o. D.No:3-6-22, Mokkachintala, Ramalayam, Kovvur Town and Mandalam, E.G.Dt. - 534350.

In the above matter you are the 1 st Respondent and for your appearance the case was posted to **11-07-2025.** On that day you can appear on your own or through an advocate before the Honorable X Additional District and sessions Judge(M.A.C.T) at Rajamahendravaram, E.G.Dt, **at 10.30 A.M..** Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'ble Court)
Kantamani. V.S.Ram Prasad,
Advocates,
Rajamahendravaram, E.G.Dt.
Cell No: 9966266888

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
E.P. No. 121/2022 in O.S. No. 702/2020

Between:
మహ్మద్ భాషా ...*DHr*
మరియు
సాగిరాజు రవికుమార్ (died)
సాగిరాజు విజయలక్ష్మి ...*JDrs*

పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHr కు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలపు యిస్తిహార్లు షరతులకు లోబడి మరియు యూనియన్ బ్యాంక్ కలెక్టర్ ఆఫీసు బ్రాంచ్, కాకినాడ వారి తనఖా బాకీకి లోబడి **ది. 24-07-2025వ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితూ పై శ్రీ కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరములు కొరకు పై శ్రీ కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

Schedule: East Godavari District (Kakinada District), Kakinada Sub Registry, Kakinada Rural, Kovvada Gram Panchayat Limits, Kovvada (V), Plot No. 74, Site to an extent of 154.77 sq.yards or 129.40 sq.mts along with RCC Roof building therein bearing D.No. 3-222 along with all easementary rights situated within the following boundaries.
EAST: 28.0 ft. or 8.53 mts. 33 ft with Road. **WEST:** 28.0 ft. or 8.53 mts property belongs to others. **NORTH:** 50.3 ft. or 15.31 mts land in plot No. 75. **SOUTH:** 49.3 ft. or 15.01 mts. site in of Plot No. 73.
Within the above boundaries an extent of 154.77 sq.yds of site along with RCC building with all easementary rights etc.,

DHr Value: Rs. 12,40,763/-
Amin Value: Rs. 44,77,000/-
JDr Value: Nill

షరతులు: *షెడ్యూలు దాఖలా ఆస్తిపై యూనియన్ బ్యాంక్, కాకినాడ వారికి గల తనఖా బాకీకి లోబడి పాడవలెను.*

కొయ్య దమయంతి
కొయ్య నాగజ్యోతి
కాకినాడ న్యాయవాదులు, కాకినాడ
01-7-2025 సెల్:6301554476

విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత


విద్యా సామగ్రిని అందజేస్తున్న సర్పంచ్ స్వరూప రాణి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మండలంలోని సరిపల్లిలో మాజీ సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు తల్లి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గెడ్డం పల్లాలమ్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. ముందుగా పల్లాలమ్మ చిత్రపటానికి సురేష్ బాబు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లాలమ్మ అందించిన సేవలను కొనియా డారు. అనంతరం పల్లాలమ్మ జ్ఞాపకార్థం స్థానిక ఎంపిపి పాఠశాలలోని విద్యార్థులకు హెచ్ఎం కె.సత్యనారాయణమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం స్వరూపరాణి విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేసి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు.

ప్రకటన



కీ॥శే॥ వుల్లూరి సుబ్బారావు (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, తుమ్మలపల్లి, మర్రి చెరువు గ్రామ కాపురస్తులు మాకే లోకేష్‌బాబు, S/o. నాగేశ్వరరావు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తల్లి మాకే సత్యవతి తండ్రి గారైన **వుల్లూరి సుబ్బారావు, S/o. గంగయ్య** తుమ్మలపల్లి, మర్రి చెరువు గ్రామంలో మా ఇంటి వద్ద ది. 01-10-1980 సంవత్సరంలో అనారోగ్యంతో మరణించారు. వీరి మరణం తుమ్మలపల్లి గ్రామపంచాయతీలో నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: మాకే లోకేష్ బాబు
S/o. నాగేశ్వరరావు, డోరు నెం. 3-45,
తుమ్మలపల్లి, మర్రి చెరువు, అల్లవరం మండలం
సెల్: 91779 99669

ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టు, ప్రత్తిపాడు
O.S. No. 112/2022

బిట్వీన్:
బూరా నూకరాజు -వాది
మరియు
ఏడిద జీవరత్నం -ప్రతివాది

వాది అయిన బూరా నూకరాజు ప్రతివాది ఏడిద జీవరత్నం, S/o. ముసలయ్య, కొమరగిరి గ్రామం, యు.కొత్తపల్లి మండలం అను వారిపై ప్రోనోటు వసూలు బాకీ నిమిత్తం O.S. 112/2022 గా గౌరవనీయ ప్రత్తిపాడు కోర్టులో దావా దాఖలు చేసారు. పై నంబరు కేసులో కోర్టు వారి నుండి ప్రతివాదికి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపినా తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. ప్రతివాది హాజరు నిమిత్తం కేసు వాయిదా ది. 03-07-2025వ తేదీన శ్రీయుత కోర్టు వారు వేసియున్నారు. **ది. 03-07-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** ప్రతివాది స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేయవలసిందిగా, లేని ఎడల ప్రతివాది పరోక్షమున కేసు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరుపై)
బుగత వెంకట శివన్నారాయణ
అడ్వకేట్, డో.నెం. 9-4
ప్రత్తిపాడు, సెల్: 9849064436

నోటీసు
మహారాజశ్రీ రామచంద్రాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం. 22 / 2020

Between:
వట్టికూటి వెంకట్రావు, తండ్రి: వట్టికూటి సత్యనారాయణ (లేటు), హిందూ, వయస్సు: 59 సం॥రం, వ్యాపారం, కామత్ ఆర్కేడ్ సమీపంలో, మండపేట, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా, అలమూరు DMC.
...*Petitioner/Creditor*
Vs

1. వెదురుపర్తి లింగ రాజు, తండ్రి: వెదురుపర్తి రామచంద్రమూర్తి, హిందూ, వయస్సు: 45 సం॥రం, నిల్, ఇంటి నెం. 9-2-37, రథం సెంటర్, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, అలమూరు DMC.

2. వెదురుపర్తి రాజ రాజేశ్వరి, భర్త: వెదురుపర్తి లింగ రాజు, హిందూ, వయస్సు: 37 సం॥రం, గృహిణి, ఇంటి నెం. 9-2-37, రథం సెంటర్, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, అలమూరు DMC.

3. యండ్రు వీర వెంకట శ్రీ సాయి అవినాష్, తండ్రి: యండ్రు వెంకట నారాయణ, హిందూ, వయస్సు: 23 సం॥రం, నిల్, ఇంటి నెం.5-2-3, దాసిరెడ్డివారి వీధి, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, అలమూరు DMC.

4. మతుకుమిల్లి వెంకటరత్నం, భర్త: మతుకుమిల్లి పట్టాభి రామారావు, హిందూ, వయస్సు: 52 సం॥రం, గృహిణి, ఇంటి నెం. 1-75, గంగ్రేడు, పెదపూడి మండలం, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ DMC.

5. బొమ్మిశెట్టి బదరీనాథ్, తండ్రి: బొమ్మిశెట్టి ప్రసాదరావు, హిందూ, వయస్సు: 34 సం॥రం, నిల్, ఇంటి నెం. 5-4-50 (6), ఒంగోలు టౌన్, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా, ఒంగోలు DMC.

6. బొమ్మిశెట్టి (శ్రీలక్ష్మి, భర్త: బొమ్మిశెట్టి బదరీనాథ్, (తండ్రి: బోజంకి శివరామకృష్ణ), హిందూ, వయస్సు: 34 సం॥రం, గృహిణి, ఇంటి నెం. 5-4-50 (6), ఒంగోలు టౌన్, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా, ఒంగోలు DMC.

...*Respondents*

పై నెంబరు ఐ.పి లో పిటిషనరు పైన తెలిపిన 1వ మరియు 2వ రెస్పాండెంట్స్ ను ఇన్సాల్వెంట్స్ గా శ్రీ కోర్టు వారిని డిక్లేర్ చేయమని కోరుచూ, మరియు 3 టు 6 రెస్పాండెంట్స్ పేరున 1వ, 2వ రెస్పాండెంట్స్ వ్రాయించిన మండపేట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు లో డి.13-02-2020 తేదీ దస్తావేజు నెం. 415/2020 మరియు డి.20-05-2020 తేదీ దస్తావేజు నెం. 966/2020 ర్లు గల దస్తావేజులను చెల్లనివిగా ప్రకటించమని కోరుచూ, మొదలగు పరిహారములతో పిటిషను దాఖలు చేసినందున సదరు పై నెంబరు ఐ.పి లో శ్రీ కోర్టు వారు 5 వ మరియు 6 వ రెస్పాండెంట్స్ అయిన మీకు పలుమార్లు నోటీసులు పంపించినప్పటికి మీరు వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఆదేశించినందున, మీరు **ది.18-07-2025 సం॥రం. తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క వాదనను తెలియపరచుకోవలెను, లేనియెడల పై కోర్టు వారు మీకు పరోక్షముగా నిర్ధారించ బడునని తెలియజేయడమైనది.

పి.వెంకటరావు, బి. కామ్. బి ఎల్.,
మండపేట అడ్వకేట్, మండపేట
ది:30-06-2025 సెల్. 9133101331